# ఢాకాలో సార్క్ తొలి సదస్సు ఎప్పుడు జరిగింది?

గ్రూప్స్, గ్రూప్-డి ప్రత్యేకం
జనరల్ స్టడీస్




## ఖండాల వారీగా ఏర్పడిన సమాఖ్యలు

**ఆసియా ఖండం**

### ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య

**ప్రారంభం:** 1967, ఆగస్టు 8
**ప్రధాన కార్యాలయం:** జకార్తా (ఇండోనేషియా)
**సెక్రటరీ జనరల్:** ఇసాలా రువాన్ వీరకూన్
**సభ్య దేశాలు :** 10 (బ్రూనై, కాంబోడియా, ఇండోనేషియా, లావోస్, సింగపూర్, మలేషియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, వియత్నాం. (ప్రారంభంలో 5 సభ్య దేశాలు ఉండేవి- చివరి సభ్య దేశం, కాంబోడియా. 11వ సభ్య దేశంగా ఉత్తర కొరియా చేరేందుకు సిద్ధపడింది.
**ప్రధాన కార్యాలయం:** ఇండోనేషియా
**పరిశీలక దేశాలు:** పపువా న్యూగినియా, తూర్పు తైమూర్

**ముఖ్యాంశాలు**
- ఆగ్నేయాసియాలోని దేశాల మధ్య పరస్పర ఆర్థిక, రాజకీయ, సాంఘిక, వైజ్ఞానిక, వాణిజ్య సహకారం కోసం Asean ఏర్పాటైంది. Asean- ప్రాంతంలో స్వేచ్ఛాయుత వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు భారత్ 1992లో AFTA (Asean Free Trade Area) ను ఏర్పాటు చేసింది.
- ఆసియాన్ కూటమిలో భారత్ 1992లో భాగస్వామ్యం అయ్యింది. 2005 నుంచి భారత దేశం వ్యవస్థాపక సభ్యురాలిగా చేరింది. ఆసియాన్‌లో భాగంగా తూర్పు ఆసియా దేశాల సదస్సు EAS 2005లో ప్రారంభమైంది. ఇందులో 16 (Asean+Asean-3+ ఇండియా, న్యూజిలాండ్ , ఆస్ట్రేలియా) సభ్య దేశాలుగా ఉన్నాయి.
- ఇప్పటివరకు 26 సమావేశాలు జరిగాయి. మొదటి సమావేశం 1976, ఫిబ్రవరి 23-24 తేదీల్లో ఇండోనేషియాలోని బాలిలో జరిగింది.
- తాజా సమావేశం: 45వ సదస్సు లావోస్‌లోని వియంటియాన్ - అక్టోబర్ 2024
- ఆసియా ప్రాంతీయ కూటమి (ఎ.ఆర్.ఎఫ్) ప్రారంభం: 1994
- సభ్య దేశాల సంఖ్య: 27 (Asean+17)
- ఉద్దేశం: ఆసియా ప్రాంతంలో భద్రతా సంబంధ విషయాల కోసం Asean దీన్ని ఏర్పాటు చేసింది.
- ARF సంవత్సరానికి ఒకసారి సమావేశమవుతుంది.
- ఆసియాన్-3 ప్రారంభం: 2000
- సభ్య దేశాలు : Asean+ చైనా, జపాన్, దక్షిణకొరియా

**ఉద్దేశం :** ప్రాంతీయ సహకారం కోసం చైనా, జపాన్, దక్షిణకొరియాతో ఏర్పాటైంది

**దక్షిణాసియా ప్రాంతీయ సహకార సమాఖ్య**
**ప్రారంభం:** 1985, డిసెంబర్ 8
**ప్రధాన కార్యాలయం:** కఠ్మాండు (నేపాల్)
**సభ్యదేశాలు:** 8 (భారత్, పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక, మాల్దీవులు, అఫ్గానిస్థాన్)

**ముఖ్యాంశాలు**
- బంగ్లాదేశ్ అధ్యక్షుడు -జియా- ఉర్ రెహమాన్ సూచనల మేరకు దక్షిణాసియా సహకార సమాఖ్య ఏర్పాటయింది.
- సార్క్ దేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్యం కోసం 2006, జూన్ నుంచి అమల్లోకి వచ్చింది.
- సాధారణంగా సార్క్ సదస్సు ప్రతి సంవత్సరం జరుగుతుంది. 1985లో ఢాకాలో సార్క్ తొలి సదస్సు జరిగింది. ఇప్పటివరకు (2014)18 సార్క్ సదస్సులు జరిగాయి. 17వ సారి మాల్దీవులలో జరిగింది. భారత్ 3 సార్లు ఆతిథ్యమిచ్చింది. 18వ SAARC SUMMIT నేపాల్‌లో జరిగింది.
- 19వ సార్క్ సమ్మిట్ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉంది. కాని రద్దయింది.
- 20వ సమావేశం 2024లో పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగింది.

**సార్క్ సంవత్సరాలు**
- 1989-ఇయర్ ఆఫ్ డ్రగ్ అబ్యూజ్, డ్రగ్ ట్రాఫికింగ్
- 1990-ఇయర్ ఆఫ్ గర్ల్ చైల్డ్
- 1991- ఆశ్రయ సంవత్సరం
- 1992- వాతావరణ సంవత్సరం
- 1993- వికలాంగుల సంవత్సరం
- 1994- యువత సంవత్సరం
- 1995- పేదరిక నిర్మూలన సంవత్సరం
- 1996- అక్షరాస్యత సంవత్సరం
- 1997- ఇయర్ ఆఫ్ పార్టిసిపేటరీ గవర్నెన్స్
- 1999- జీవ వైవిధ్య సంవత్సరం
- 2003- ఇయర్ ఆఫ్ కాంట్రిబ్యూషన్ ఆఫ్ యూత్ టు ఎన్విరాన్‌మెంట్
- 2004- క్షయ, ఎయిడ్స్ అవగాహన సంవత్సరం
- 2005- దక్షిణాసియా పర్యాటక సంవత్సరం
- 2007- ఇయర్ ఆఫ్ గ్రీన్ సౌత్ ఏషియా
- 2008- సుపరిపాలనా సంవత్సరం
- 2016-17- సాంస్కృతిక వారసత్వ సంవత్సరం

**సార్క్ దశాబ్దాలు**
- 1991-2000 ఆడ శిశువుల దశాబ్దం
- 2010-2020- ఇంట్రా రీజనల్ కనెక్టివిటీ (అంతర్ ప్రాంత అనుసంధానం)

**ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార సమాఖ్య**
**ప్రారంభం :** 1989
**సభ్యదేశాలు :** 21, భారత్‌కు ఇందులో సభ్యత్వం లేదు
**ప్రధాన కార్యాలయం:** సింగపూర్

**ముఖ్యాంశాలు**
- ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని దేశాల మధ్య వాణిజ్య సహకారం పెంపొందించడం APEC కర్తవ్యం.
- ప్రతి సంవత్సరం సభ్యదేశాల వాణిజ్య మంత్రుల మంత్రిత్వ సమావేశం జరుగుతుంది. మొదటి సమావేశం కాన్‌బెర్రాలో(ఆస్ట్రేలియా)లో జరిగింది. 2018లో పపువాన్యూగినియాలో జరిగింది. తాజా సమావేశం 2024, నవంబర్‌లో పెరూలో నిర్వహించారు.

### BIMSTEC (Bay of Bengal Intiative for Multi-sectoral Technical & Economic Co-operation)

**ప్రారంభం :** 1997, జూన్ 6
**ప్రధాన కార్యాలయం:** ఢాకా (బంగ్లాదేశ్)
**సభ్య దేశాలు:** 7 (భారత్, బంగ్లాదేశ్, మయన్మార్, భూటాన్, థాయ్‌లాండ్, నేపాల్, శ్రీలంక)

**ముఖ్యాంశాలు**
- బంగాళాఖాతం చుట్టూ ఉన్న దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాల కూటమి BIMSTEC సభ్య దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యానికి 2004లో సంతకాలు చేశారు.
- BIMSTEC ఎనర్జీ సెంటర్‌ను భారత్‌లో నెలకొల్పేందుకు నిర్ణయం తీసుకున్నారు.
- BIMSTEC దేశాల మధ్య 2017 నాటికి స్వేచ్ఛా వాణిజ్యాన్ని అమలు చేయాలని ఈ కూటమి కృషి చేస్తుంది.
- మొదటి బిమ్స్‌టెక్ సదస్సు 2004లో థాయ్‌లాండ్‌లో, రెండోది 2008 భారత్‌లోని న్యూఢిల్లీలో జరిగాయి. మూడో సదస్సు 2014, మార్చిలో మయన్మార్‌లో నిర్వహించారు. 4వ BIMSTEC సమ్మిట్ 2018లో నేపాల్‌లోని కఠ్మాండులో, 5వ సమావేశం 2022లో శ్రీలంకలో ఏర్పాటు చేశారు. తదుపరి సమావేశం థాయ్‌లాండ్‌లో జరగనుంది.

**మోకాంగ్-గంగా సహకారం**
**ప్రారంభం:** 2000, నవంబర్ 10
**సభ్య దేశాలు:** 6 (భారత్, మయన్మార్, కాంబోడియా, లావోస్, థాయ్‌లాండ్, వియత్నాం

**ముఖ్యాంశాలు**
- గంగా-మోకాంగ్ నదుల మధ్య 6 సభ్య దేశాలు పరస్పర ఆర్థిక సహకారం పెంపొందిచుకునేందుకు ఈ కూటమి ఏర్పాటయింది.

### గల్ఫ్ దేశాల సహకార మండలి

**ప్రారంభం :** 1981, మే
**ప్రధాన కార్యాలయం:** రియాద్, సౌదీ అరేబియా
**సభ్యదేశాలు:** 6 (సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, ఒమన్, ఖతార్, యూఏఈ)

**ముఖ్యాంశాలు**
- పర్షియా గల్ఫ్‌లోని ఆరు అరబ్ దేశాల మధ్య సహకారం కోసం దీన్ని ఏర్పాటు చేశారు. ప్రపంచంలో 40 శాతం చమురు నిల్వలు జి.సి.సి. దేశాల్లో కలవు

### అరబ్ దేశాల కూటమి

**ప్రారంభం:** 1945, మార్చి 22
**ప్రధాన కార్యాలయం:** కైరో (ఈజిప్టు)
**సభ్య దేశాలు :** 22

**ముఖ్యాంశాలు**
- మధ్య ప్రాచ్యంలో ఏర్పాటు చేసిన అతిపెద్ద దేశాల కూటమి ఇది.
- అరబ్ దేశాల మధ్య సహకారం పెంపొందించడం ఈ కూటమి ప్రధాన కర్తవ్యం. ఇప్పటివరకు 36 సమావేశాలు జరిగాయి. 33వ సమావేశం మారటోనియా ( 2016), 34వ సమావేశం జోర్డాన్ (2017), 35వ సమావేశం సౌదీ అరేబియా (2018), 36వ సమావేశం ట్యూనిషియా (2019)లో నిర్వహించారు.
- ప్రస్తుత సెక్రటరీ జనరల్ : అహ్మద్ అబుల్ గైట్ (ఈజిప్ట్)

**షాంఘై సహకార సమాఖ్య**
**ప్రారంభం:** 1996
**సభ్య దేశాలు:** 8 (రష్యా, చైనా, కజికిస్థాన్, తజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, ఉజ్బెకిస్థాన్, భారత్, పాకిస్థాన్,)

**ముఖ్యాంశాలు**
- ఆసియాలో ఏర్పడిన ప్రాంతీయ భద్రతా గ్రూపు. చైనా సరిహద్దునున్న మాజీ సోవియట్ రిపబ్లిక్ మధ్య సరిహద్దు వివాదాలను పరిష్కరించడం ఎస్‌సీవో కర్తవ్యం. 2015లో సదస్సులో భారత్, పాకిస్థాన్ సభ్యత్వాల ప్రక్రియ మొదలైంది. వీటికి 2017లో సభ్యత్వం లభించింది. 2018లో షాంఘై సహకార సంస్థ సమావేశం చైనాలోని క్వింగ్‌డావ్‌లో జూన్‌లో జరిగింది. 2019లో బిస్‌కేక్ (కిర్గిజ్‌స్థాన్)లో జరిగింది. 2020, నవంబర్‌లో రష్యాలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది. 2021లో తజకిస్థాన్, 2022లో ఉజ్బెకిస్థాన్‌లోని సమర్కండ్‌లో సమావేశం జరిగింది.

### హిందూ మహాసముద్ర తీర ప్రాంత దేశ సహకార సమాఖ్య

**ఏర్పడిన సంవత్సరం :** 1997
**సభ్యదేశాలు :** 21

**ముఖ్యాంశాలు**
- హిందూ మహాసముద్ర ప్రాంతంలో వాణిజ్యపరమైన, సహజ వనరుల, వైజ్ఞానిక అభివృద్ధికి వ్యూహాలు రూపొందించడం ఈ సమాఖ్య ప్రథమ కర్తవ్యం. ప్రపంచంలో నూతనంగా ఆవిర్భవించిన అతి పెద్ద ప్రాంతీయ (ఆర్థిక) సహకార సమాఖ్య ఇది.
- ప్రస్తుత సెక్రటరీ జనరల్: డా. నోంవ్యో నాక్వే (సౌతాఫ్రికా)
- జీ-7 సదస్సు : 2020, జూన్ 12న అమెరికాలో జరగవలసిన జీ-7 దేశాధినేతల సమావేశాన్ని కొవిడ్-19 కారణంగా వాయిదా వేశారు. ఈ సమావేశాన్ని తిరిగి సెప్టెంబర్‌లో నిర్వహించనున్నట్లు అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

**యూరప్ ఖండం**

**యూరోపియన్ యూనియన్**
**ప్రారంభం :** 1958
**సభ్యదేశాలు:** 27((క్రయేషియా) 2013లో సభ్యత్వం తీసుకుంది. 2021, జనవరి 1 నుంచి బ్రిటన్ వైదొలిగింది.
**ప్రధాన కార్యాలయం:** బ్రస్సెల్స్ (బెల్జియం)
**యూరోపియన్ డే:** మే 9
**EU MOTTO :** యునైటెడ్ ఇన్ డైవర్సిటీ
**ఈయూ జెండా:** ఈయూ జెండాలో 12 నక్షత్రాలు ఉంటాయి. జెండా రంగు నీలిరంగు. ఇది ఐక్యతకు ప్రతీక

**ముఖ్యాంశాలు**
- ప్రాంతీయ, పారిశ్రామిక అభివృద్ధి, ఉమ్మడి విదేశాంగ, భద్రతా విధానాల అమలు. ఉమ్మడి కరెన్సీ, ఉమ్మడి వ్యాపార విధానాలు
- **యూరో కరెన్సీ :** ఇది ఈయూ ఉమ్మడి కరెన్సీ పేరు.
- 1999, జనవరి 1 నుంచి అమలైంది. కాని 2002 జనవరి 1 నుంచి చలామణిలోకి వచ్చింది. ప్రస్తుతం 19 యూరోపియన్ దేశాల్లో చలామణిలో ఉంది.
- 2012కు యూరోపియన్ యూనియన్‌కు 'నోబెల్ శాంతి' బహుమతి లభించింది.
- ప్రస్తుత అధ్యక్షుడు : ఉర్సులా వాన్‌డర్‌లైన్

### కామన్‌వెల్త్ దేశాల స్వాతంత్ర్య కూటమి

**ప్రారంభం:** 1991, డిసెంబర్ 8
**సభ్య దేశాలు :** 11 (మాజీ సోవియట్ యూనియన్ నుంచి విచ్ఛిన్నమైన దేశాలు) తుర్క్‌మెనిస్థాన్ ఈ కూటమి నుంచి 2005లో విడిపోయి అసోసియేట్ మెంబర్‌గా కొనసాగుతున్నది
**ప్రధాన కార్యాలయం:** మాస్కో

**ముఖ్యాంశాలు**
- మాజీ సోవియట్ యూనియన్ పతనమైన తరువాత ఏర్పడిన 11 దేశాలు తమ మధ్య శాంతియుతమైన, ఆర్థికపరమైన భద్రతలను పెంపొందించుకోవడం లక్ష్యంగా ఇది ఏర్పడింది.

**ఆఫ్రికా ఖండం**

### ఆఫ్రికన్ యూనియన్

**ప్రారంభం:** 1963, మే 25
**ప్రధాన కార్యాలయం :** అడ్డిస్ అబాబా ( ఇథియోపియా)
**మోటో :** ఏ యునైటెడ్ అండ్ స్ట్రాంగ్ ఆఫ్రికా
**సభ్యదేశాలు :** 55 (ఆఫ్రికా ఖండంలో మడగాస్కర్ తప్ప అన్ని దేశాలు ఇందులో సభ్యులు. మడగాస్కర్ 1958లో ఈ యూనియన్ నుంచి వైదొలిగింది)

**ముఖ్యాంశాలు**
- కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా దేశాలన్నీ కలిసి 1963లో తొలుత ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనియన్ (OAU) గా ఏర్పడ్డాయి. 2001 లుసాకా సదస్సులో OAU ను ఆఫ్రికన్ యూనియన్ AU గా మార్చారు.

**భారత్‌తో సంబంధం**
- ఆఫ్రికన్ యూనియన్ దేశాల అభివృద్ధి కోసం మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్ కలాం చొరవతో PAN African 'E' Network ను ప్రారంభించి విద్య, వైద్యపరమైన సాంకేతిక విజ్ఞానం అందిస్తున్నది.
- ఈ కార్యక్రమాన్నే మన దేశం NEPD (New Partnership for African Develo pment)గా వ్యవహరిస్తున్నది.
- ఈ కార్యక్రమానికి మద్రాస్, కలకత్తా ఐ.ఐ.టి.లు, ఇగ్నో సంస్థలు సంయుక్తంగా సహకరిస్తున్నాయి.
- ప్రస్తుత చైర్మన్: అబ్దుల్ ఫతాఅల్ సిసి, ఈజిప్ట్.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### నిట్‌లో..

భోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కింది ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 22
- పోస్టులు: గ్రేడ్ 1, 2 అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: మెకానికల్, మ్యానుఫ్యాక్చరింగ్, సివిల్, కెమికల్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 16
- వెబ్‌సైట్: https://www.manit.ac.in

### హాల్‌లో..

హైదరాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్ లిమిటెడ్ (హాల్)లో పార్ట్ టైమ్ ప్రాతిపదికన కింది పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: విజిటింగ్ డాక్టర్, విజిటింగ్ కన్సల్టెంట్
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 29
- వెబ్‌సైట్: https://www.hal-india.co.in

### ఐసీఏఆర్‌లో..

ఢిల్లీలోని ఐసీఏఆర్-ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కాంట్రాక్టు-తాత్కాలిక ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: ఐటీ ప్రొఫెషన్, రీసెర్చ్ అసోసియేట్, యంగ్ ప్రొఫెషనల్ తదితరాలు
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మార్చి 31
- వెబ్‌సైట్: www.iari.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
● గ్రూప్స్, గ్రూప్-డి, కరెంట్ అఫైర్స్: పాలిటీ కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# ఢిల్లీ సుల్తానుల పాలనలో పరిపాలక భాష ఏది?

**గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం**
**జనరల్ నాలెడ్జ్**

1. అన్ని అత్యవసర సేవలకు ఏ నంబర్‌కు తక్షణ ప్రాప్యత (యాక్సెస్) లభిస్తుంది?
   1. 102 2. 104
   3. 110 4. 112
2. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రారంభించిన యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం (యువ విజ్ఞానీ కార్యక్రమ్)కు ఏ తరగతికి చెందిన విద్యార్థులను ఎంపిక చేస్తారు?
   1. 7వ తరగతి 2. 8వ తరగతి
   3. 9వ తరగతి 4. 10వ తరగతి
3. ఒకే ప్రపంచకప్‌లో ఐదు సెంచరీలు సాధించిన ప్రపంచపు తొలి బ్యాట్స్‌మన్‌గా నిలిచిన భారత క్రికెటర్ ఎవరు?
   1. విరాట్ కోహ్లీ 2. రోహిత్ శర్మ
   3. ఎంఎస్ ధోని 4. రిషభ్ పంత్
4. ''ఫ్లయింగ్ సిక్కు'' అని ఎవరిని పిలుస్తారు?
   1. బిషన్ సింగ్ బేడీ
   2. హర్భజన్ సింగ్
   3. మిల్కా సింగ్ 4. ఫౌజా సింగ్
5. కింది వాటిలో UNO ఏజెన్సీ ఏది?
   1 WWF 2. WHO
   3. ITO 4. IIT
6. ఏ భారతీయ క్రికెటర్‌కు 'ది వాల్' అనే ముద్దు పేరు ఉంది?
   1. గౌతం గంభీర్
   2. సచిన్ టెండూల్కర్
   3. రాహుల్ ద్రావిడ్
   4. మహేంద్రసింగ్ ధోని
7. డిస్కవరీ ఛానెల్లో 'మ్యాన్ వర్సెస్ వైల్డ్' లోని ఒక ఎపిసోడ్‌లో ఏ భారతీయ నాయకుడు కనిపించారు?
   1. నరేంద్ర మోదీ 2. ఎల్‌కే అద్వాని
   3. అరవింద్ కేజ్రీవాల్
   4. రాహుల్ గాంధీ
8. 'గురుదేవ్' అనే బిరుదు ఎవరికి బహూకరించారు?
   1. జయప్రకాశ్ నారాయణ్
   2. రవీంద్రనాథ్ ఠాగూర్
   3. ప్రేమచంద్ 4. నీరజ్
9. భారతదేశంలో అత్యున్నత సాహిత్య పురస్కారం (పుస్తకాలకు లేదా సాహిత్య రచనకు సంబంధించినది) ఏమిటి?
   1. జ్ఞానపీఠ్ పురస్కారం
   2. సాహిత్య అకాడమీ పురస్కారం
   3. హిందీ లిటరరీ బహుమతి
   4. వ్యాస్ సమ్మాన్
10. ఓటింగ్ ప్రయోజనం కోసం రాష్ట్రాలను విభజించే ప్రాంతాలను ఏమంటారు?
    1. బ్లాక్స్ 2. జిల్లాలు
    3. నియోజకవర్గాలు 4. ప్రాంతాలు
11. 'పండిత' బిరుదు పొందిన తొలి మహిళ ఎవరు?
    1. రమాబాయి సరస్వతి
    2. రాణి లక్ష్మీబాయి
    3. రజని 4. రాగిణి
12. దేశంలో మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం ఏది?
    1. కర్ణాటక 2. తమిళనాడు
    3. ఆంధ్రప్రదేశ్ 4. కేరళ
13. భారత్ నుంచి ఎగుమతి చేసిన చొక్కా అమెరికాలో ఎలా విక్రయిస్తారు?
    1. రూపాయల్లో 2. పౌండ్లలో
    3. డాలర్లలో 4. యూరోలలో
14. భారతదేశంలో సెన్సార్‌షిప్ గడ్డు కాలం ఏది?
    1. 1957 నుంచి 1975 వరకు
    2. 1975 నుంచి 1995 వరకు
    3. 1975 నుంచి 1977 వరకు
    4. 1977 నుంచి 1985 వరకు
15. భూకంప తరంగాలను కొలవడానికి ఉపయోగించే పరికరాన్ని ఏమంటారు?
    1. సెస్మోగ్రాఫ్ 2. గ్రామిమీటర్
    3. అమ్మీటర్ 4. ఓస్మోమీటర్
16. భూ వాతావరణంలో సాధారణంగా కనుగొనబడే వాయువు ఏది?
    1. ఆక్సిజన్ 2. ఆర్గాన్
    3. మీథేన్ 4. నైట్రోజన్
17. ప్రపంచంలో ఎత్తయిన రోడ్డు మార్గం ఏది?
    1. మనాలి- లేహ్ రహదారి
    2. పాన్- అమెరికన్ హైవే
    3. మాకొ డొనాల్డ్- కార్డియర్ డ్రైవే
    4. స్టేట్ రూట్ 99
18. పాలరాయి ఏ రాతి నుంచి రూపాంతరం చెందింది?
    1. బంక మన్ను (క్లే)
    2. సున్నపురాయి
    3. అబ్సిడియన్ 4. గ్రానైట్
19. కింది తెగల్లో మహారాష్ట్రకు చెందినవారు ఎవరు?
    1. కోలిలు 2. ముండాలు
    3. అహోములు 4. అంతల్‌లు
20. రజియా సుల్తాన్ తండ్రి ఎవరు?
    1. ఇబ్న్ బటూటా
    2. కుతిబుద్దీన్ ఐబక్
    3. ఇల్‌టుట్‌మిష్
    4. మిన్హాజ్-ఇ- సిరాజ్
21. ''ప్రిన్స్ ఖుర్రమ్' గా ఎవరు ప్రసిద్ధి?
    1. బాబర్ 2. ఔరంగజేబు
    3. అక్బర్ 4. షాజహాన్
22. ''జప్తు'' అనే రెవెన్యూ వ్యవస్థను ఎవరు ప్రారంభించారు?
    1. తోడరమల్ 2. జహంగీర్
    3. ఇబ్రహీంలోడి 4. ఔరంగజేబు
23. సిసోడియా రాజ్‌పుత్‌లు దేశంలో ఎక్కడ ఉన్నారు?
    1. రాజస్థాన్ 2. గుజరాత్
    3. తమిళనాడు 4. పంజాబ్
24. ఢిల్లీ సుల్తానుల పాలనలో పరిపాలక భాష ఏది?
    1. హిందీ 2. ఉర్దూ
    3. పర్షియన్ 4. సంస్కృతం
25. శంకరదేవర కవితలు, నాటకాలను ఏ భాషలో రచించారు?
    1. బెంగాలి 2. అస్సామీ
    3. ఒరియా 4. మైథిలి
26. ''మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'' అని ఎవరిని పిలుస్తారు?
    1. డా.సి.వి.రామన్
    2. డా. ఏపీజే అబ్దుల్ కలాం
    3. రాకేశ్ శర్మ
    4. డా.. హోమి జె భాభా
27. దేశంలో ''మిషనరీస్ ఆఫ్ చారిటీ'' ను ఎవరు స్థాపించారు?
    1. మదర్ థెరిస్సా
    2. సరోజిని నాయుడు
    3. ఇందిరాగాంధీ 4. అనీబీసెంట్
28. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం ఎక్కడ ఉంది?
    1. న్యూఢిల్లీ 2. ముంబై
    3. చెన్నై 4. శ్రీహరికోట
29. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1. న్యూయార్క్ 2. జెనీవా
    3. హేగ్ 4. స్టాక్ హోమ్
30. దేశంలో కేంద్ర కెబినెట్ అధ్యక్షులు ఎవరు?
    1. ప్రధానమంత్రి 2. గవర్నర్
    3. రాష్ట్రపతి 4. ఎన్నికల కమిషనర్




**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.4 | 2. 3 | 3. 2 | 4. 3 | 5. 2 |
| 6. 3 | 7. 1 | 8. 2 | 9.1 | 10.3 |
| 11.1 | 12.2 | 13.3 | 14.3 | 15.1 |
| 16.4 | 17.1 | 18.2 | 19.1 | 20.3 |
| 21.4 | 22.1 | 23.1 | 24.3 | 25.2 |
| 26. 2 | 27. 1 | 28. 4 | 29.1 | 30.1 |

1. భూటాన్, ఏ దేశం మధ్య వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారత్ బ్రహ్మపుత్ర నది మీదుగా జలమార్గాన్ని ఏర్పాటు చేసింది?
   1. నేపాల్ 2. శ్రీలంక
   3. బంగ్లాదేశ్ 4. చైనా
2. భారతదేశంలో మొదటి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని ప్రవేశపెట్టిన సంస్థ ఏది?
   1. హ్యుందాయ్ 2. ఫోర్డ్
   3. ఆడీ 4. చెవ్రోలెట్
3. ఎన్‌సీసీ పూర్తి రూపం ఏమిటి?
   1. నేషన్ క్యాడెట్ కార్ప్స్
   2. నేషనల్ క్యాడెట్ కార్ప్స్
   3. నేషనల్ కమాండర్ కార్ప్స్
   4. నేషనల్ కామన్ కార్ప్స్
4. పరిశోధకుల బృందం ప్రకారం ఏ గ్రహం దాని అపారమైన అయస్కాంత క్షేత్రాన్ని కోల్పోతున్నది?
   1. సాటర్న్ (శని గ్రహం)
   2. జ్యుపిటర్ (గురు గ్రహం)
   3. నెప్ట్యూన్ (వరుణ గ్రహం)
   4. అంగారకుడు
5. కింది వాటిలో ఎవరిని భారతీయ షేక్ స్పియర్ అని పిలుస్తారు?
   1. కాళిదాసు 2. ఠాగూర్
   3. చిత్తరంజన్ దాస్
   4. దాదాసాహెబ్ ఫాల్కే
6. భారత మొదటి అణు విద్యుత్ కేంద్రం ఏ రాష్ట్రంలో నిర్మించారు?
   1. మహారాష్ట్ర 2. బీహార్
   3. రాజస్థాన్ 4. ఉత్తర ప్రదేశ్
7. ఒక రాష్ట్రానికి ఒకే శాసనసభ ఉంటే, దాన్ని ఏమంటారు?
   1. బహుళ సభ శాసన సభ
   2. సాధారణ శాసన సభ
   3. ద్విసభ శాసన సభ
   4. ఏకసభ శాసన సభ
8. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ ఎవరు?
   1. ఎమ్‌కే జైన్ 2. శక్తి సామంత్
   3. బి.పి. కనుంగో 4. శక్తికాంత దాస్
9. జి.ఎస్.టీ పూర్తి పేరు?
   1. గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్
   2. గవర్నమెంట్ సర్వీస్ ట్యాక్స్
   3. గ్రాండ్ సర్వీస్ ట్యాక్స్
   4. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్
10. అర్జెంటీనాలోని గడ్డి భూములను ఏమని పిలుస్తారు?
    1. గడ్డినేల (స్టెప్పీలు)
    2. పచ్చిక మైదానాలు (పంపాలు)
    3. ఉష్ణమండల పచ్చిక బయళ్లు (సావనాథ్)
    4. అడవి పొలాలు (పెయిరీస్)
11. భూమి ప్రధాన భాగం వేటితో కూర్చబడి ఉంది?
    1. నికెల్, ఐరన్ 2. నికెల్, కార్బన్
    3. కార్బన్, మెగ్నీషియం
    4. నికెల్, బంగారం
12. కింది వాటిలో దేన్ని ''ప్రపంచపు పళ్ల తోటలు'' అని అంటారు?
    1. ఉష్ణమండల అడవులు
    2. టండ్రా ప్రాంతం
    3. మధ్యధరా వృక్ష సంపద
    4. సమశీతోష్ణ ఆకురాల్చే అడవులు
13. తెలుగు యోధులను ఏమని పిలిచేవారు?
    1. సుబేదార్లు 2. నిజామ్‌లు
    3. మాలిక్‌లు 4. నాయక్‌లు
14. కింది వారిలో ఇండియాలో సైకత కళకు పేరు పొందారు?
    1. జాకీర్ హుస్సేన్ 2. కె.శంకర్ పిళ్లై
    3. కిశోర్ కుమార్
    4. సుదర్శన్ పట్నాయక్
15. షేర్ షా సూరి ఎప్పుడు పాలించారు?
    1. 1540-1555 2. 1545-1550
    3.1540-1550 4. 1545-1565
16. కింది వారిలో బెంగాల్ మొదటి నవాబు ఎవరు?
    1. నవాబ్ ముర్షిద్ ఖులీ ఖాన్
    2. నిజాం-ఉల్-ముల్క్ అసఫ్‌జా
    3. ఖ్వాజా నిజాముద్దీన్ ఆలియా
    4. నవాబ్ సాదత్
17. కింది పవిత్ర పుస్తకాల్లో ఏదీ కబీర్ రాసిన పద్యాలను కలిగి ఉంది?
    1. ఖురాన్ 2. భగవద్గీత
    3. గురుగ్రంథ్ సాహిబ్ 4. రామాయణ
18. వైష్ణవ భక్తి ఉద్యమానికి నాయకుడు ఎవరు?
    1. చిత్రగుప్తుడు 2. మైనమతి
    3. గోపిచంద్ర 4. చైతన్యదేవ
19. ''సిరి'' నగరాన్ని ఎవరు నిర్మించారు?
    1. మహ్మద్ తుగ్లక్ 2. ఇబ్రహీం లోడి
    3. అల్లావుద్దీన్ ఖిల్జీ 4. హుమాయున్
20. అలై దర్వాజా ఎక్కడ ఉంది?
    1. ఢిల్లీ 2. బికనీర్
    3. జైపూర్ 4. హైదరాబాద్
21. కింది వాటిలో ఏది పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ కాదు?
    1. అలహాబాద్ బ్యాంక్
    2. బ్యాంక్ ఆఫ్ ఇండియా
    3. ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్
    4. ఇండస్ ఇండ్ బ్యాంక్
22. ఒక వార్తాంశం, చలనచిత్ర సన్నివేశం, పాటల సాహిత్యం ప్రజలకు చేరకుండా ప్రభుత్వం నిరోధించడం అనేది?
    1. సవరణ (ఎడిట్) 2. నెగెటివ్ కట్టింగ్
    3. నిషేధం (బ్యాన్) 4. సెన్సార్‌షిప్
23. కింది వాటిలో చల్లని ఎడారి ఏది?
    1. సహారా 2. లడఖ్
    3. కలహరి 4. అటకామా
24. కింది వాటిలో శాశ్వత గాలి రకం ఏది?
    1. సముద్ర మారుతం
    2. వ్యాపార పవనాలు
    3. రుతు పవన గాలులు 4. లూ
25. గజనికి చెందిన మహ్మద్ ఎక్కడ నుంచి వచ్చాడు?
    1. ఇరాన్ 2. టర్కీ
    3. అఫ్గానిస్థాన్ 4. మొరాకో
26. ఎవరి దాడి కారణంగా బాబర్ తన పూర్వీకుల సింహాసనాన్ని వదులు కోవలసి వచ్చింది?
    1. తుగ్లక్‌లు 2. కుతుబ్‌షాహీలు
    3. మరాఠాలు 4. ఆఫ్ఘన్‌లు
27. 1527లో బాబర్ ఏ పాలకుడిని ఓడించాడు?
    1. రంజిత్ సింగ్ 2. ఇబ్రహీం లోడీ
    3. రానా సాంగ 4. శివాజీ
28. కుతుబ్- మినార్ నిర్మాణాన్ని ఎవరు ప్రారంభించారు?
    1. ఇల్ టుట్ మిష్
    2. కుతుబుద్దీన్ ఐబక్
    3. అల్లావుద్దీన్ ఖిల్జీ
    4. మహమ్మద్ ఐబక్

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 2 | 4. 4 | 5. 1 |
| 6. 1 | 7. 4 | 8. 4 | 9. 1 | 10.2 |
| 11.1 | 12.3 | 13.4 | 14.4 | 15.3 |
| 16.1 | 17.3 | 18.4 | 19.3 | 20.1 |
| 21.4 | 22.4 | 23.2 | 24.2 | 25.3 |
| 26.4 | 27.3 | 28.2 | | |

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్